# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

బుధవారం | 28 | ఫిబ్రవరి | 2024 | పేజీలు: 8


## డిఎస్పి కె. శివరాంరెడ్డికు శుభాకాంక్షలు తెలిపిన ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ సభ్యులు



నల్లగొండ పిబ్రవరి 27(ప్రజాజ్యోతి): నల్లగొండ సబ్ డివిజన్ నూతన డిఎస్పి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కె. శివరాంరెడ్డి ను మంగళవారం ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్యర్యంలో మంగళవారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈయొక్క కార్యక్రమంలో సంస్థ సభ్యులు బోయిని మహేష్, గిరి, రాజు, ఏల్లాచారి లెనిన్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## నేర సమీక్షా సమావేశం

**సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశం**

**జిల్లా యస్. పి చందనా దీప్తి**

**ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి**

**అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పి.డి.యస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి, పటిష్ఠమైన చర్యలు**

**ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయాలి**

నల్లగొండ పిబ్రవరి 27(ప్రజాజ్యోతి): జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా

..మిగతా 2లో

## లోక్ సభ ఎన్నికల్లో సిబ్బంది విధులు

# సమర్ధవంతంగా నిర్వహించాలి




**పోలింగ్ రోజున మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):జిల్లాలో వచ్చే లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని ఆదిశగా విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ రోజు పోలింగ్ బూతులలో ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని జాగ్రత్తగా పరిశీలించి విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు.పోలింగ్ బూతులో చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలన చెసుకోవాలని అలాగే పోలింగ్ బూతు లోపల,బయట నిరంతరం సూక్ష్మ పరిశీలన చేస్తుండాలని తెలిపారు.గత శాసన సభ ఎన్నికలలో

..మిగతా 2లో



## దీర్ఘకాలిక పెండింగ్ కేసులకు పరిష్కారం చూపాలి

2

**గంజాయి వల్ల జరిగే అనర్థాలను యువతకు వివరించాలి.**

**రాబోవు ఎన్నికల్లో విధులు నిర్వహణకు సిబ్బంది సిద్దంగా ఉండాలి.**

**పోలీసు అధికారులకు ఆదేశాలు చేసిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే.**

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**జిల్లా ఎస్పీ చందనా దీప్తి**

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు..**



నల్లగొండ పిబ్రవరి 27(ప్రజాజ్యోతి): ఈ నెల 28 నుంచి మార్చి 19వ వరకు నిర్వహించే జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా యస్.పి చందన దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల సమీపంలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, అన్ని మూసి వేయాలని ఆదేశించారు. పరీక్షా సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని ఎలాంటి సభలు సమావేశాలు నిర్వహించ కూడదు అని పేర్కొన్నారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్ష నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలిపారు.

# ప్రజలు బ్యాంకు కార్యకలాపాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**ప్రజలలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం పట్ల ర్యాలీ**

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ భారియా**



నల్లగొండ పిబ్రవరి 27(ప్రజాజ్యోతి): ఆర్థిక అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ భారియా తెలిపారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలో క్లాక్ టవర్ వద్ద లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలపై ఏర్పాటు చేసిన 2 కె రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ప్రశాంత్ కుమార్ భారియా మాట్లాడుతూ ప్రజలలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడంతో పాటు, ప్రతి ఒక్కరిని ఆర్థిక అంశాల పట్ల సాధికారత కల్పించే విధంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈనెల 26 నుండి మార్చి 1 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువతపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించడం జరుగుతున్నదని, ప్రజలు బ్యాంకు కార్యకలాపాలపై పూర్తి అవగాహన కలిగి ఉండడంతో పాటు, బ్యాంకు ఖాతాను ఎలా ప్రారంభించాలి? ఏదైనా అనుమానాస్పద నంబర్ నుంచి మెసేజ్ లేదా కాల్స్ వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా చేపట్టే చర్యలు, తదిత అంశాలపై ఈ వారోత్సవాలలో వివరించడం జరుగుతుందని తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిరంతరం చేస్తున్నప్పటికీ ప్రత్యేకించి ఈ వారం రోజుల పాటు, అన్ని బ్యాంకులు ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఐ రీజినల్ మేనేజర్ అలీముద్దీన్, ఎల్డీఎం శ్రామిక్, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యు. వెంకటేశ్వర్లు, మెప్మా పిడి కరుణాకర్, యూబీఐ చీఫ్ మేనేజర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ 2 కె రన్ క్లాక్ టవర్ నుండి ఎన్ జి కాలేజ్ చౌరస్తా వరకు వెళ్లి తిరిగి క్లాక్ టవర్ వద్దకు సాగింది



## అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్,ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి): అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పథకం కింద జాజిరెడ్డి గూడెం ఎస్బిఐ బ్యాంక్ జిల్లాలో మొట్టమొదటిసారి అర్వపల్లి మండలం కొమ్మల కు చెందిన కుంటి గోర్ల నాగరాజు రైతు కొనుగోలు చేసిన అగ్రి డ్రోన్ ను జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఎల్ డి ఎం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి,మెరుగైన సామర్థ్యం కోసం,పంట దిగుబడిని పెంపొందించడానికి మరియు రైతులకు ప్రయోజనం చేకూర్చే ఖర్చును తగ్గించడంలో అగ్రి డ్రోన్ సహాయపడుతుందని తెలిపారు. వ్యవసాయానికి మరింత టెక్నాలజీని జోడించేందుకు ప్రయత్నాలు చేయడం అభినందనీయమని అన్నారు. రైతులకు మరింత సులభమయ్యే పద్ధతులను అందుబాటులోకి తీసుకురావాలని దీనికోసం మందుల పిచికారి లో డ్రోన్ల వినియోగాన్ని అందుబాటులో తేవడంతో ఖర్చును ఆదా చేయడంతో పాటు మెరుగైన ఉత్పత్తిని పొందడంలో రైతులకు సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం బాపూజీ ఎస్బిఐ రీజినల్ మేనేజర్ కే జ్యోతి వై నరసింహారావు బ్యాంక్ మేనేజర్ వి అనిల్ రైతు నాగరాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కె.శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పల్లె శేఖర్ రెడ్డి

చౌటుప్పల్ ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి ) తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మెన్ ఎన్నికైన కె. శ్రీనివాస్ రెడ్డి ని చౌటుప్పల్ మండల సీపీఐ పార్టీ కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి హైదరాబాద్ లోని ప్రజా పక్షం కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పొట్ట సత్యం,కె. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి గిరిజన మోర్చా రాష్ట్ర కోశాధికారిగా శంకర్ నాయక్

నాంపల్లి,ఫిబ్రవరి,27(ప్రజాజ్యోతి):మండలంలోని నామనాయక్ తండా గ్రామానికి చెందిన వడ్త్యా శంకర్ నాయక్ ని బీజేపి గిరిజన మోర్చా తెలంగాణ రాష్ట్ర కోశాధికారిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన బీజేపి రాష్ట్ర, జిల్లా మండల నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగి చేతిలో మండల కాంగ్రెస్ పార్టీ పగ్గాలు

**గత స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఓటమికి ఆ ఉద్యోగే కారణం**

**మళ్లీ టికెట్లు అమ్ముకోవడానికి ఎమ్మెల్యే చుట్టూ ప్రదక్షణలు..**

**గ్రామ, మండల శాఖల కు తెలియకుండానే ఈజీఎస్ నిధులు మంజూరు**

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీని పట్టించుకోవడంలేదని ఆవేదన..**

**ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు కరెంటుతు ప్రజ్ఞానాయక్ విమర్శ**



సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి) : ప్రత్యక్షంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయినా భద్ర బోయిన నరసింహ అనే వ్యక్తి అంతర్గతంగా మండల కాంగ్రెస్ పార్టీని తన గుప్పిట్లో పెట్టుకొని నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కరెంటుతు ప్రజ్ఞానాయక్ ఆరోపించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామ, మండలంలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న వ్యవహారాలను పట్టించుకోవడం లేదన్నారు. మండలంలోని జనగామ గ్రామానికి చెందిన భద్రబోయిన నరసింహ ఉద్యోగం చేస్తూనే కాంగ్రెస్ పార్టీని నడిపిస్తున్నాడన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్న నాయకులను, ప్రజాప్రతినిధులను, గ్రామ, మండల శాఖ నాయకులను పట్టించుకోకుండా తన ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. ఇటీవల ఎమ్మెల్యే ప్రకటించిన ఈజీఎస్ నిధులతో జరిగే పనులను సైతం ఎవరిని సంప్రదించకుండా ఆ ఉద్యోగి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించాడన్నారు. గత ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో బొద్రబోయిన నరసింహ వల్లనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మండలంలో ఓడిపోయారన్నారు. గత ఎన్నికల్లో డబ్బులు తీసుకొని అభ్యర్థులను తన ఇష్టం వచ్చినట్లుగా ఎంపిక చేయించి ఓటమికి కారణమయ్యాడన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అభ్యర్థులు ఓడిపోతే అది ఇతని వల్లనే జరిగినట్లు భావించాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రేమ ఉంటే భద్ర బోయిన నరసింహ తన ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీలో పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇకనైనా పార్టీలో జరుగుతున్న వ్యవహారాలను చక్కదిద్దాలని, ప్రజ్ఞానాయక్ కోరారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిపారు.



## ప్రతి వాహనాన్ని మంచి కండీషన్లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలి

**జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఐపీఎస్**

నల్లగొండ పిబ్రవరి 27(ప్రజాజ్యోతి): ప్రతి వాహనాన్ని మంచి కండీషన్లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలి అని జిల్లా ఎస్పీ చందన దీప్తి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ వాహనాలను తనిఖీ కార్యక్రమంలో అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నూతన వాహనాలను సమకూర్చడంలో మరియు ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటు పాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారి కి తెలియజేశారు వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు.

## బిఆరెస్‌కు రాజీనామా చేరిన మేక సోమిరెడ్డి

రాజాపేట, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలంలోని నమిల గ్రామానికి చెందిన రెడ్డి జాగృతి సంగం జిల్లా అధ్యక్షులు, మండల శాఖ అధ్యక్షులు మేక సోమిరెడ్డి మంగళవారం సొంతగూడు అయిన కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు టిఆర్ఎస్ పార్టీ మీనిఫెస్టోలో ఏర్పాటు చేయగా అమలుకు నోచుకోకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన చెప్పారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు వినతి పత్రం అందజేయనున్నట్లు, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెడ్డి కార్పొరేషన్ తప్పక ఏర్పాటు జరుగుతుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. సొంతగూటికి చేరుకోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. గాంధీభవన్లో జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి సమక్షంలో తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు.



# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సొసైటీ కమిటీ ఎన్నిక



చిట్యాల పిబ్రవరి 27(ప్రజాజ్యోతి): నల్గొండ జిల్లా మత్స్యశాఖ ఎలక్షన్ అధికారి శరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి శివనేనిగూడెం మత్స్య శాఖ సొసైటీ ఎన్నికలో రెండవ సారి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన నూతి సైదులు ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా నూతి లింగస్వామి ముదిరాజ్, కార్యదర్శులు గా నూతి పెద్ద లింగస్వామి ముదిరాజ్, డైరెక్టర్లుగా నూతి రామలింగం ముదిరాజ్, నూతి చంద్రయ్య ముదిరాజ్, నూతి మహాలింగం ముదిరాజ్, నూతి శ్రీహరి ముదిరాజ్, నూతి అశోక్ ముదిరాజ్, నూతి శ్రీను ముదిరాజ్ లుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారి అందరిని ఆ యొక్క సంఘ సభ్యులు అలాగే కులస్తులు కలిసి వారిని మర్యాదపూర్వకంగా శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మామీద నమ్మకంతో రెండవ సారీ ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు అధ్యక్షులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ యొక్క సంఘం అభివృద్ధి కోసం అలాగే సమస్యల పరిష్కారం కోసం ఈ కమిటీ పనిచేస్తుందని తెలిపారు.



## రైతులను కాల్చి చంపుతున్న మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి

**సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యానర్ తో నిరసన ప్రదర్శన**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్**

**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహాలు**

చిట్యాల పిబ్రవరి 27(ప్రజాజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతులను కాల్చి చంపుతున్న మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహాలు విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం నాడు సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యానర్ తో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులను కాల్పులు జరిపి, చిత్రహింసలకు గురి చేస్తూ, దాడులకు, దౌర్జన్యాలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీవో) నుండి భారత్ దేశం బయటికి రావాలని డిమాండ్ చేశారు. రైతుల పంటకు కనీస మద్దతు ధర విషయంలో భారత ప్రభుత్వాన్ని బలవంతం చేయడంతో పాటు, సబ్సిడీ ప్రయోజనాలను ఉపసంహరించుకోవాలని డబ్ల్యూటీవో ఒత్తిడి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోతే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, గుడిసె లక్ష్మినారాయణ,బీ ఆర్ యస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, మేడి పాపయ్య, అక్కెనపల్లి నాగయ్య, జిట్ట స్వామి, చిర్రబోయిన గట్టయ్య, ఊడుగు సత్తయ్య,మురాల అంజయ్య,కొసనపు సత్తయ్య, లింగయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.ద



## నేడే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలోసర్వం సిద్ధం**

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) తెలంగాణలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో భాగంగా ఇంటర్ ప్రథమ సంవత్సరం 167 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 143 మంది విద్యార్థులు ప్రతి రోజు పరీక్షలకు హాజరు కాబోతున్నారని పరీక్ష కేంద్రాన్ని అన్ని సౌకర్యాలతో సిద్ధం చేశామని కళాశాల ప్రిన్సిపల్ కోట విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరిండెంట్ పి. నవనీత డిపార్ట్మెంటల్ ఆఫీసర్ బి. లక్ష్మయ్య పరీక్షలకు సంబంధించిన అన్ని రికార్డులను సిద్ధం చేశారు అని విద్యార్థులు పరీక్ష హాల్ లోకి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు కావున విద్యార్థిని విద్యార్థులు సమయానికి చేరుకోని, మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని కోరారు.



## ఘనంగా శివశంకర్ వర్ధంతి

హాలియా,ఫిబ్రవరి27(ప్రజా జ్యోతి) : దివంగత కేంద్ర మాజీ మంత్రి పుంజాల శివశంకర్ ఏడవ వర్ధంతిని పురస్కరించుకొని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హాలియా అమరవీరుల స్తూపం వద్ద పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పుంజాల శివశంకర్ ఆశయాలను కొనసాగిస్తామని మున్నూరు కాపు సంఘం ఐక్యతతో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఆకుల శ్రీను,హాలియా మున్సిపాలిటీ అధ్యక్షుడు గోపిశెట్టి నరసింహ,ప్రధాన కార్యదర్శి కొత్త వెంకటేష్,కోశాధికారి సుగురు నారాయణ,ఉపాధ్యక్షుడు చాపల వెంకటేశ్వర్లు,అన్నెబోయిన వెంకటయ్య,నల్లగొండ సుధాకర్, నల్లగొండ శీను,చాపల నరేందర్, చాపల సైదులు,డాక్టర్ జలపాటి రాఘవేంద్ర,బైరెడ్డి సంపతయ్య, గోపీశెట్టి సత్యనారాయణ,గోపిశెట్టి మధు,బండి రమేష్,లోకసాని వెంకటయ్య,వనమాల కోటి,ఎడ్ల సోమయ్య,ఇండ్ల అంజిబాబు, తెలకపల్లి శ్రీనివాస్,పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై సుధాకర్ రెడ్డి**

రాజపేట, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) ఈ మధ్యకాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రాజపేట మండల ఎస్సై సుధాకర్ రెడ్డి మండల ప్రజల ను కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బైకుల దొంగతనాలు, పశువుల దొంగతనాలు, ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలు జరుగుతున్నాయని, వేరే ఉరు వెళ్లాల్సి వస్తే తప్పకుండా ఇంటి పక్క వారికి మరియు పోలీసు శాఖ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసులు గస్తీ తిరుగుతారాని, షాపులు ఉన్నవాళ్లు ఎట్టి పరిస్థితిలో షాపులో క్యాష్ కౌంటర్లు డబ్బు, విలువైన వస్తువులు ఉంచకూడదన్నారు. షాపు యజమానులు షాపు బయట లోపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇంటి వద్ద లేదా మహిళలు పొలాల వద్ద ఉన్నప్పుడు అపరిచిత వ్యక్తులు అడ్రస్ అడగడానికి లేదా మరేదైనా పని ఉందంటూ ఒంటరి మహిళల దగ్గరకు వచ్చి మెడలో గొలుసులు లాక్కొని వెళ్లే ప్రయత్నం చేస్తారని, దానిపైన కూడా ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, మరియు పరిచయం లేని వ్యక్తులు టీవీ రిపేర్ అని ఇంటర్నెట్ కనెక్షన్ అని ఇల్లు అద్దెకు కావాలని వస్తారని వారి విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. పిల్లల్ని ఎత్తుకుపోతున్నారని అక్కడక్కడ వార్తలు వస్తున్నాయని, రాత్రివేళ ఎవరైనా తెలిసినా వాళ్లు పిలిచినట్టు పిలిచిన తొందరపడి డోర్ తెరువొద్దని రాత్రి వేళల్లో గ్రామ యూత్ మరియు కమ్యూనిటీ వాళ్ళు కలిసి గ్రామాల్లో తిరిగి పోలీస్ శాఖ వారికి సహకరించండి దొంగతనం అయిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు.




## ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**పి డి ఎస్ యు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి అని పిడి.ఎస్.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి డి ఐ ఈ ఓ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిడి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ,ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కలిగించి మంచి నీరు,బెంచ్ లు,విశాలమైన తరగతి గదులు,పాన్స్, లెట్లు,వంటి సౌకర్యాలు కల్పించాలి అని.అదేవిధంగా ప్రతి ఒక్క సెంటర్ లో ఇద్దరూ ఏ ఎన్ ఎం2 లను,మెడికల్ కిట్స్ ను,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి అని పరీక్షలను జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించాలని విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలి.అదేవిధంగా ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా డబ్బుల కోసం విద్యార్థులని వేధిస్తున్నారు.ఆ కళాశాల యజమానులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్.యు డివిజన్ కార్యదర్శి,పిడమర్తి భరత్,జిల్లా నాయకులు రహీం,మోహన్,సాయి, చరణ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నార్కోటిక్ డాగ్ రోలెక్స్‌కు అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ నందు సిల్వర్ మెడల్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):ఫిబ్రవరి 16 వ తేదీన లక్నోలో జరిగిన 67వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ నందు సూర్యాపేట జిల్లా పోలీసు విభాగానికి చెంది నార్కోటిక్ డాగ్ రోలెక్స్ ఉత్తమ ప్రతిభ చూపి నార్కోటిక్ పదార్థాల గుర్తింపు లో సిల్వర్ మెడల్ గెలిచింది.ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే తన కార్యాలయం నందు డాగ్ రోలెక్స్ కు మెడల్ అందించారు.అనంతరం డాగ్ హ్యాండిలర్ సతీష్ ను,ఇంచార్జీ అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు,ఆర్మడ్ రిజర్వ్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి,ఆర్ఐ నర్సింహ,ఆర్ఎస్ఐ లు సురేష్,రాజశేఖర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి కేజీబీవీ పర్యవేక్షించిన జీసీడీఓ సరిత

### పరీక్షల పట్ల భయాందోళనలకు గురికావద్దు
### విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి



నాంపల్లి,ఫిబ్రవరి,27(ప్రజాజ్యోతి):మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను జీసీడీఓ పి.సరిత మానిటరింగ్ లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థినీలకు పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. అలాగే పదవ తరగతి విద్యార్థినీలకు పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు పరీక్షల పట్ల భయాందోళనలకు గురికాకుండా మనో ధైర్యాన్ని కలిగి ఉండి, ఎటువంటి ఒత్తిడి లేకుండా పట్టుదలతో సాధన చేసి పరీక్షలు రాసి100% ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థినీలకు సూచించారు. విద్యార్థినీలకు పాఠ్యాంశాలలో ఎటువంటి సందేహాలు లేకుండా బోధన సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సందేహాలను నివృత్తి చేయాలని, పాఠ్యంశాలు రివిజన్ చేయుటలో మెలకువలను బోధన సిబ్బందికి సూచించడం జరిగింది. పాఠశాలలో ఇంకా విద్యార్థుల సౌకర్యార్థం అవసరం అయిన భౌతిక సదుపాయల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. సమయానికి మంచి ఆహారం తీసుకుని, ఆరోగ్యంగా ఉండి, సంవత్సరం అంతా నేర్చుకున్నటువంటి అంశాలను రివిజన్ చేసుకుని ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయవలసిందిగా విద్యార్థినీలకు సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిచవలసిందిగా, సిబ్బందికి సూచించిన జాబ్ చార్ట్ కచ్చితంగా పాటించాల్సిందిగా ఆదేశించారు. మన వద్ద వున్న ఆడపిల్లల విద్యా, ఆరోగ్యం, రక్షణ మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ పర్యవేక్షణ సమయంలో పాఠశాల ప్రత్యేక అధికారిని డి. విజయశ్రీ, బోధన సిబ్బంది పీజీసీఆర్టీ మమత, సీఆర్టిలు జ్యోతి, శ్రీలత, లలిత వాణి, మంజుల,విద్యార్థులు, బోధనేతర సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

హాలియా,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి) :స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 67వ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఆర్.దత్తు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోధాల రవీందర్ తెలిపారు.ఈ నెల 26 నుండి 29 వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో జరుగుతున్న పోటీలలో హాలియా మున్సిపాలిటీ చెందిన ఆర్.దత్తు నల్లగొండ జిల్లా తరపున పాల్గొననున్నట్లు చెప్పారు. రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన దత్తును కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు లు అభినందించారు.చక్కటి ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో రాణించి నల్లగొండ జిల్లాకు, హాలియా మున్సిపాలిటీకి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పిఈటి అవుల చంద్రశేఖర్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నమిలలో ఘనంగా శ్రీ సత్య సాయి ఆలయ 48వ వార్షికోత్సవం



రాజాపేట, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని నమిల గ్రామంలో శ్రీ సత్య సాయి ఆలయ 48 వ, వార్షికోత్సవం మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు కార్యక్రమాలు జరిగాయి. వేకువజామున నగర సంకీర్తన, అనంతరం జండా ఆవిష్కరణ, పల్లకి సేవ, శ్రీ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు, భజన, పలువురి ప్రముఖులచే ఆధ్యాత్మిక ఉపన్యాసం, నారాయణ సేవ పలు కార్యక్రమాలు జరిగాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు చింతా లక్ష్మయ్య, పుసునాల రామచందర్ లు ఉపన్యసించారు. కన్వీనర్ నంగునూరు కృష్ణమూర్తి, మాడిశెట్టి సత్యనారాయణ, జడల ప్రవీణ్, పుసునాల సాయి కృష్ణ, తమ్మలి విజయ్, పాల్వాయి యాకూబ్ రెడ్డి, మల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి రాజపేట మండల శాఖ అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, బిర్రు బాలకిషన్, శ్రీనివాస్, కర్ణాకర్, గొట్టిపాముల వెంకటేశం, దూది వెంకటపురం భువనగిరి వీరారెడ్డిపల్లి సమితి కన్వీనర్లు సభ్యులు, నమిల గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 45 రోజులపాటు మగ్గం శిక్షణ పొందిన 16 మంది మహిళలకు ధ్రువీకరణ పత్రాలను ఈ సందర్భంగా అందజేసి ప్రోత్సహించారు.



## పాముకుంటలో కామ్రేడ్ గట్టగల్ల ఎల్లయ్య 19 వ వర్ధంతి

రాజాపేట, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)రాజాపేట మండలంలోని పాముకుంట గ్రామంలో కామ్రేడ్ గట్టగల్ల ఎల్లయ్య 19వ, వర్ధంతి మంగళవారం నిర్వహించారు . ఈ సందర్భంగా మండల పార్టీ కార్యదర్శి చిగుళ్ల లింగం, మూల పోశయ్య, జంగా అంజయ్య, రచ్చ నరసింహులు, సొంత సారపు లక్ష్మం పతి బాబూరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య పాల్గొని జెండా ఆవిష్కరించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరుడు కామ్రేడ్ ఎల్లయ్య పేద ప్రజల కోసం పోరాటం చేసిన పోరాట యోధుడైన కామ్రేడ్ ఎల్లయ్య నిరంతరం ప్రజా గుండె లో ఉంటాడని అతని త్యాగాలను గుర్తు చేశారు.అమారుడైన ఎల్లయ్య ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికై రాజపేట మండల కార్యదర్శిగా పనిచేస్తూ రాజపేట మండలంలో గల పంచారాయ భూములను, పోరంబోకు భూములను పేదలకు పట్టాలు ఇవ్వాలని పేదలకు ఇల్లు నిర్మించాలని అన్ని సౌకర్యాలు కల్పించాలని ఉద్యమాల ద్వారా ప్రభుత్వానికి తెలియపరుస్తూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం తోటి రోడ్లు వేయించడం జరిగిందన్నారు. పేదలకు భూములు పంపకం జరిగింది.ఎన్నో పేదలకు సంక్షేమ పథకాలను అందించిన గట్టగల ఎల్లయ్య అని అన్నారు. అలాగే మండల పార్టీ కార్యదర్శి చిగుళ్ళ లింగం మాట్లాడుతూ రాజకీయ గురువుగా ఒక అన్నగా పార్టీ సిద్ధాంతాలు నేర్పుతూ ఆయన ప్రేరణతోనే నేను పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాజపేట మండలంలో ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి తన వంతుగా కృషి చేస్తున్నానని నిజమైన నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

అడ్డగూడూరు ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి న్యూస్: అడ్డగూడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు నిర్వహించారు ఈ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు హెచ్ఎముగా సిరి ఎంఈఓగా ఐమన్ డీఈవోగా ప్రవీణ్ ఎమ్మెల్యేగా చందు కలెక్టర్ గా కీర్తన జాయింట్ కలెక్టర్ గా విన్సీత ఇలా విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రహిమునిసా, ఉపాధ్యాయులు శివాజీ రాములు రవికుమార్ దామోదర్ ఉష శ్రీనివాసులు కళ్యాణి శ్వేత లింగయ్య పాల్గొని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పరీక్షల్లో మంచి జిపిఏ సాధించాలని సూచించారు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు



హాలియా,ఫిబ్రవరి27(ప్రజా జ్యోతి): అనుముల మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో భక్తి భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు.మానసిక ప్రశాంతత చేకూరుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మిట్టపల్లి వెంకన్న, మాజీ చైర్మన్ మేడి ఏడుకొండలు,ఏవో నాగిరెడ్డి, షేక్.సైదా,వినయ్,యాదయ్య, మురళి,నాగేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుపై మరో సీసీ రోడ్డు



మఠంపల్లి ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చెన్నాయిపాలెం గ్రామంలో ఎన్ఆర్జిఎస్ నిధులతో మంజూరు అయిన పది లక్షల రూపాయలతో మంచిగా ఉన్న సిసి రోడ్డుపై మరో అక్రమార్చన కోసం అదే రోడ్డుపై మరో సిసి రోడ్డును నిర్మాణాన్ని మంగళవారం ప్రారంభించారు.ఎక్కడో మట్టి రోడ్డు మీద వేయాల్సి ఉండగా సిసి రోడ్డుపై సిసి రోడ్డు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చెన్నాయిపాలెం ప్రధాన రహదారిలో నిర్మిస్తున్న ఈ రోడ్డు కనీసం నాణ్యత ప్రామాణికం పాటించకుండా,కాంట్రాక్టు ఇష్టం వచ్చినట్లు క్రింద కనీసం పాలిథిన్ కవరు,నిర్ణీత మోతాదులో సిమెంటు,అసలు ఇసుక వాడకుండా డస్ట్ వాడడం,కనీసం అక్కడ పంచాయతీరాజ్ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా రోడ్డు వేసుకొని పోతున్నారని అక్రమాలకు సహకరిస్తున్న పంచాయతీరాజ్ ఏఈ పై తగిన చర్యలు తీసుకోవాలని లేకుంటే స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని అని స్థానిక ప్రజలు తెలిపారు.



# చంద్రశేఖర్ ఆజాద్ జీవితం ఆదర్శం

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) పోరాట మార్గంలో చంద్రశేఖర్ ఆజాద్ మార్గమే యువతకు దేశ ప్రజలకు ఆదర్శం అని పివైఎల్ పట్టణ కార్యదర్శి పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. పట్టణ కేంద్రంలో పీవైఎల్ ఆధ్వర్యంలో కామ్రేడ్ చంద్రశేఖర్ ఆజాద్ 93వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పోతగాల నరసింహ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల పేరుతో విద్యార్థులకు హాల్ టిక్కెట్‌లు ఇవ్వని కళాశాలలను సీజ్ చేయాలి

## నిమిషం నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్

### SFI జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్...



కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కొండమల్లేపల్లి మండలం కేంద్రంలో పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ రేపు ఇంటర్ పరీక్షలు ప్రారంభమైతున్న నేపథ్యంలో కొన్ని ప్రైవేటు కళాశాల యజమాన్యాలు ఫీజులు కట్టలేదని చెప్పేసి విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురిచేసి పరీక్ష హాల్ టికెట్ ఇవ్వమని చెప్పి విద్యార్థులను విద్యార్థులు తల్లిదండ్రులను మానసికంగా ఇబ్బందుల గురి చేయడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో పంటలు లేక కరువు విలయాతాండంచేస్తున్న నేపథ్యంలో నల్లగొండ జిల్లాలో కొన్ని ప్రైవేటు కళాశాల యజమాన్యం ఇదే అదునుగా భావించి పేద మధ్యతరగతి విద్యార్థుల రక్తాన్ని జనియల్లాగా తాగుతున్న ప్రైవేట్ కళాశాల యజమాన్యాల దోపిడీలకు అడ్డుకట్ట వేయడంలో ఇంటర్ బోర్డు విద్యాశాఖ అధికారి నల్లగొండ జిల్లా %ణ×జూ% ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలకు ఏజెంట్ గా మారారని అన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పరీక్ష హాల్ టికెట్లు ఇవ్వలేదనే నేపథ్యంతో ఏ విద్యార్థి కి ఏమి జరిగినా జిల్లా ఇంటర్ బోర్డ్ విద్యాధికారి డిఐఇఓదే బాధ్యత అన్నారు. సంవత్సర కాలం పాటు తన కొడుకు కూతురు బాగా చదువుకున్నారని ఎంతో సంతోషపడుతున్న తల్లిదండ్రులకు ఫీజు రూపంలో వాళ్లను ఎంతో ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుంది తక్షణమే ఇలాంటి సమస్యలు దాపరించకుండా ఉండాలంటే జిల్లాలోని ప్రైవేట్ కళాశాలలపై డిఐఈఓ ఉక్కు పాతము మోపాలని అన్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా పరీక్షలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని నిమిషం నిబంధనలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నిమిషం నిబంధనతో గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు పరీక్షలకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఇప్పటికే ఉచిత బస్సు పేరుతో బస్సులు చాలా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో పరీక్షల సమయంలో అన్ని గ్రామాలకు సజావుగా బస్సులు నడపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయాలి

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలవాలనే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న విజయ సంకల్ప బస్సుయాత్ర మార్చి ఒకటో తేదీన సూర్యాపేట కు చేరుకుంటుండడంతో ఈ యాత్రకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సూర్యాపేటకు విచ్చేయుచుండడంతో బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి మరియు జిల్లా నాయకులతో కలసి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఈనాడు ఆఫీస్ వద్ద బస్సు యాత్రకు స్వాగతం తెలిపే ప్రాంతాన్ని మరియు వాణిజ్య భవన్ వద్ద సభ నిర్వహించే స్థలాన్ని పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సంకినేని మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో భారతీయ జనతా పార్టీ విజయసంకల్ప యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరిపాలనలోని దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లిందన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మోడీ గారిని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో , అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్,మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,జిల్లా నాయకులు సలిగంటి వీరేంద్ర,ఎండి.అబిద్, చల్లమల్ల నరసింహ, పోలగాని ధనుంజయ గౌడ్, పలస మల్సూర్ గౌడ్, సలిగంటి శ్రీను, రంగినేని లక్ష్మణరావు, ఆరూరి శివ,తోనకునూరి సంతోష్ కుమార్,మీర్ సికిందర్,కొప్పుల క్రాంతి రెడ్డి,షేక్ సలీం పాషా, బూర లక్ష్మణ్ గౌడ్, తాళ్లపల్లి మధు,గోవింద్ తదితరులు పాల్గొన్నారు

# సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయాలి

## అడుగంటుతున్న భూగర్భజలాలు కాపాడాలి: తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి



హుజూర్ నగర్ ఫిబ్రవరి 27,(ప్రజా జ్యోతి) సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదలచేసి ఎండిపోతున్న వరి పంటలను కాపాడాలని, అడుగంటుతున్న భూగర్భ జలాలను సైతం కాపాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి కోరారు. మంగళవారం సంఘం కమిటీ సమావేశ అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సుమారు 80 వేల ఎకరాలకు పైగా వరిపంటలు వేశారని, పంటలన్ని పొట్టదశకు చేరుకున్నాయని,పంటలు వేసుకున్న రైతులంతా బోర్లు బావుల ఆధారంతో సాగు చేసుకుంటున్నారని, రోజురోజుకి ఎండల తీవ్రతతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయన్నారు. ఎమ్మెల్యే ఉత్తమ్ కుమార్ రెడ్డి భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నారని వారికి రైతాంగ భాదలన్నీ తెలుసన్నారు. రైతాంగ బాధలను దృష్టిలో ఉంచుకొని వెంటనే సాగర్ ఎడమ కాల్వకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సంఘం పట్టణ అధ్యక్షుడు రేపాకుల మురళి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, జిల్లా కమిటీ సభ్యుడు పిన్నపరెడ్డి వెంకటరెడ్డి,కార్మిక,కర్షక సంఘాల నాయకులు శీలం శ్రీను, పోసనబోయిన హుస్సేన్, తుమ్మకొమ్మ యోనా,రేపాకుల వీరాస్వామి, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, చిన్నం వీరమల్లు, సింగిల్ విండో డైరెక్టర్ ఇందిరాల లక్ష్మి, పాశం వెంకటనారాయణ, రేపాకుల వెంకన్న, నారాయణ తదితరులు ఉన్నారు.



# మఠంపల్లి మండల లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులుగా కందుల బాల రెడ్డి

మఠంపల్లి ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి మఠంపల్లి మండల కేంద్రంలో లోకల్ ఆటో యూనియన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో మండల టౌన్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా కందుల బాలరెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిదని కమిటీ సభ్యులు తెలిపారు.అధ్యక్షులు కందుల బాల రెడ్డి మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో సభ్యులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని,ప్రభుత్వం తమను ఆదుకొని ఆటో కార్మికులకు న్యాయం చేయాలనీ తెలిపారు. ఆటో యూనియన్ కమిటీ సభ్యులలో ఉపాధ్యక్షులుగా మెస్సి,ప్రధాన కార్యదర్శిగా బీ గురవయ్య కార్యదర్శిలుగా వి నాగులు, కోశాధికారిగా కె నాగరాజు, కార్యవర్గ సభ్యులు గా బి వెంకటేశ్వర్లు జి మట్టయ్య,అర్ దావీదు,జనార్దన్,బాలాజీ శంకర్, తిరుపయ్య,నాగేంద్ర బాబు,దర్శనం ఎన్నిక అవ్వడం జరిగిందని తెలిపారు.



# టైలర్స్ డేని జయప్రదం చేయండి

## జిల్లా టైలర్స్ యూనియన్ నాయకులు షేక్ బాజీ ఉల్లా

హుజూర్ నగర్ ఫిబ్రవరి27(ప్రజా జ్యోతి) నేడు జరిగే టైలర్స్ డేను జయప్రదం చేయాలని జిల్లా టైలర్స్ యూనియన్ నాయకులు షేక్ బాజీ ఉల్లా కోరారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమందికి జీవన ఉపాధి కల్పించిన కుట్టు మిషన్ నిర్మాత విలియమ్స్ హెూ ని స్మరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా టైలర్స్ సోదరులు అందరూ ఫిబ్రవరి 28 టైలర్స్ డే ని జరుపుకుంటున్నారు. గత 30 సంవత్సరములుగా పట్టణం లో టైలర్స్ డే ని ఘనంగా జరుపుకొనుచున్నాము కావున టైలర్స్ సోదరీమణులందరూ స్థానిక గాంధీ పార్క్ వద్దకు చేరుకొని టైలర్స్ డే ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో టైలర్స్ నాయకులు మామిడి శ్రీరాములు, పర్వతపు సతీష్, రామారావు, సిగసత్యనారాయణ , కోలపూడి డేవిడ్, సిలివేరు సోములు,రెబ్బ శ్రీనివాస్,పి.వెంకటేశ్వర్లు, సిలివేరు శ్రీనివాస్,ఎలమద్ది రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి ప్రహారీ గోడని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

చివ్వెంల,ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి):గుర్తు తెలియని వ్యక్తులు వృద్ధ దంపతుల అనుమతులు లేకుండా వారి ఇంటి స్థలంలోని గోడలను ధ్వంసం చేసిన సంఘటన చివ్వెంల మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.చివ్వెంల మండల కేంద్రానికి చెందిన చేరుపల్లి సత్యం తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో సూర్యాపేట ఖమ్మం రహదారి వెంట చేరుపల్లి పాత ఇల్లు ఉంది.అది కురుస్తుండడంతో సమీపంలోని మరొక ఇంటిలో గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు.సత్యం అతని భార్య ఇద్దరు కూడా వృద్ధులు.కాగా సోమవారం కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు జెసిబి సహాయంతో వృద్ధ దంపతుల కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా పాత ఇంటిని ధ్వంసం చేసి చదును చేశారు.కొందరు గ్రామపంచాయతీ నుంచి ఆక్రమించుకునేందుకు ధ్వంసం చేసారని పేర్కొంటుండగా మరికొందరు దేవాలయానికి వెళ్లేందుకు దారి లేకపోవడంతో దౌర్జన్యంగా గోడలను శిథిలం చేసినట్లు బాధితులు వాపోతున్నారు.సుమారు 30 ఏళ్లు పాత్రికేయ వృత్తిలో కొనసాగి.ఏ ప్రభుత్వంలోను ఎటువంటి సహాయం పొందకుండా.తాము సొంతంగా సంపాదించుకున్న భూమిని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.తమ ఇంటికి మంచినీరు,విద్యుత్ సౌకర్యం, పారిశుధ్య పనులు చేపట్టని గ్రామపంచాయతీ తమకు భూమిని ఎలా ఆక్రమించుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నతాధికారులు ఎవరైనా స్పందించి తమ భూమిని అక్రమంగా ఆక్రమించుకునేందుకు చదును చేసిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.





## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం

నాగారం ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి. నాగారం మండలానికి నూతన ఎస్సైగా వచ్చిన వెంకట్ రెడ్డి ని మంగళ వారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా ఎస్ఐనీ శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం వారు మాట్లాడుతూనాగారంమండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో తమ వంతుగా పోలీస్ శాఖకు సహకరిస్తామని వారు అన్నారు. అలాగే మండలంలో జరిగే సంఘటనలను ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ దృష్టికి తీసుకొస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యలమకంటి సోమన్న. మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్. నాగారం బంగ్లా యూత్ అధ్యక్షుడు గుడ్డేటి సురేష్ .యూత్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన నాగరాజు.యూత్ కాంగ్రెస్ నాయకులు గంట మహేందర్ .పస్తాల పోగుల విక్రమ్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చేను ఉమేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మాపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాగంటి రాజు, కన్నెబోయిన లింగమల్లు,జక్కలీ నరేష్,వంగూరి నరేష్, తదితరులు పాల్గొన్నారు



## నలబోలు వారి ఆధ్వర్యంలో అన్నదానం

### చీదేళ్ల జాతర సందర్భంగా నిర్వహణ

పెన్పహాడ్ మండలం ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరలో అన్నదాన కార్యక్రమాన్ని నలబోలు లక్ష్మారెడ్డి,వారి కుమారులు చంద్రారెడ్డి, గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు నలబోలు వెంకటరెడ్డి-సుజాత,కవిత,విజయ్ రెడ్డి,రాఘవరెడ్డి,సుధాకరరెడ్డి,ప్రకాశరెడ్డి,లక్ష్మారెడ్డి,ప్రవీణ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానముల కన్నా అన్నదానం గొప్పదని తిరుపతమ్మ గోపయ్య జాతరలో అన్నదానం చేయడం మాకు చాలా ఆనందం కలిగిస్తుందని అన్నారు. గత ఏడు సంవత్సరాలుగా, శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరకు అన్నదాన కార్యక్రమం నలబోలు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. దేవత మూర్తులను దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు,దేవాలయ కమిటీ, యువకులు, మహిళలు, చిన్నారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# 2024-25 ఆర్థిక సంవత్సర మిర్యాలగూడ మున్సిపల్ బడ్జెట్ ఆమోదం

### అంచనా ఆదాయ,వ్యయాలు 72.52 కోట్లు

### తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి...కౌన్సిలర్లు





మిర్యాలగూడ, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి): 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను 72.52 కోట్ల అంచనా తో ప్రవేశపెట్టిన మిర్యాలగూడ మున్సిపల్ బడ్జెట్ కు మున్సిపల్ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమిషనర్ మహమ్మద్ యూసుఫ్ అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశంలో అంచనా ఆదాయ, వ్యయాలను ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 72 కోట్ల 52 లక్షల 10 వేల అంచనా ఆదాయం చూపి, దానికి సమానంగా వ్యయాన్ని చూపించారు. పట్టణంలో సుమారు 22 వేల ఇండ్లు, 2147 వ్యాపార భవనాలు, 1588 మిశ్రమ భవనాలు ఉన్నాయని వీటి ద్వారా 9.33 కోట్లు ఆస్తి పన్ను వసూలు అవుతుందని తెలిపారు. నాన్ టాక్స్ రూపంలో 10.51 కోట్లు ఆదాయం వస్తుందని, డిపాజిట్ల ద్వారా 33 లక్షల రూపాయలు ఆదాయం సమకూరుతుందని మొత్తంగా 20.17 కోట్లు ఆదాయం వస్తున్నట్లు నివేదికలు చూపించారు. దానికి సమానంగా కూడా ఖర్చు అవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా జీతాల కోసం 9.62 కోట్లు, గ్రీనరీ నిర్వహణ కరెంటు, ఇతర చార్జీలు కింద 15.16 కోట్లు ఖర్చు అవుతుందని చూపారు. వీటితోపాటు అదనంగా ప్రతి ఏడాది 1.34 కోట్లు జనరల్ ఫండ్ ద్వారా ఖర్చు చేయాలని నిర్ణయించినట్టు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమిషనర్ మహమ్మద్ యూసుఫ్ తెలిపారు. ఈ బడ్జెట్ ను కౌన్సిల్ ఆమోదం తెలిపినట్టు పేర్కొన్నారు. కాగా ఈ సమావేశంలో రాబోయే వేసవి కాలంలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేయాలని పలువురు కౌన్సిలర్లు సూచించారు. ఇప్పటికే మంచినీటి సమస్య ఎదురవుతుందని రాబోయే వేసవి కాలంలో ఆ సమస్య రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ఆయా వార్డులకు ప్రత్యేకంగా ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. పట్టణంలో దోమలు బెడద తీవ్రంగా ఉందని, అన్ని వార్డుల్లో ప్రతిరోజు ఫాగింగ్ చేసి వాటిని నివారించాలని కోరారు. దోమల కారణంగా వ్యాధులు ప్రబలుతున్నాయని పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతులు కల్పన కోసం చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. సభ్యుల సూచన మేరకు వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని దీనికి రాజకీయలతీతంగా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.





## హైకోర్టులో ఏజీపీలుగా హుజూర్ నగర్ వాసుల నియామకం

### నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన పట్టణవాసులు

హుజూర్ నగర్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన 44 మంది అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాదుల జాబితాలో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన లచ్చిమల్ల నాగేశ్వరరావు కుమారుడు లచ్చిమల్ల సందీప్ కుమార్, దారా ప్రకాష్ కుమార్తె దార హరితకిరణ్ లు నియామకమయ్యారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్, దార హరితా కిరణ్ లు మాట్లాడుతూ తాము ఏజీపీలుగా నియామకం కావడానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా పట్టనానికి చెందిన ప్రముఖులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు నూతనంగా ఏజపీలు నియామకం అయిన సందీప్ హారిత కిరణ్ లకు అభినందనలు తెలియజేశారు.

## వ్యక్తి కనిపించడం లేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



నాంపల్లి,ఫిబ్రవరి,27(ప్రజాజ్యోతి): మండలంలోని గట్లమల్లేపల్లి గ్రామానికి చెందిన మునగాల రామచంద్రా రెడ్డి(80)వయసు కుటుంబ కలహాల కారణంగా ఫిబ్రవరి,16న గట్లమల్లెపల్లి లోని తన నివాసం నుంచి బయటకు వెళ్లిన వెళ్లినట్లు సమాచారం , అప్పటినుంచి తను ఇంటికి తిరిగి రాలేదని, కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ తెలియలేదని అన్నారు. కుటుంబీకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తన కుమారుడైన మునగాల బిక్షం రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాంపల్లి ఎస్సై బి లచ్చిరెడ్డి తెలిపారు.





## బహుజనుల భవిష్యత్ నిర్ణయించేది "విద్యా"

### నల్ల లక్ష్మణ్ బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్

### పట్టణ అధ్యక్షుడుగా భారత భూషణ్

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) నేటి బహుజనుల భవిష్యత్ నిర్ణయించేది "విద్యా" ఒకటే అని అందుకు ప్రభుత్వాలు బహుజనులకు పూర్తిస్థాయి విద్యా ఉచితంగా అందించాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో బహుజన ప్రజాశక్తి పట్టణ కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా భారత భూషణ్ ఉపాధ్యక్షుడు డబ్బికార్ ప్రేమ్ కుమార్ కొండమడుగు శివరాజ్ దేవరాయ భిక్షపతి రావుల అనిల్ ప్రధాన కార్యదర్శి ముషం మధు సహాయ కార్యదర్శి సైదుగాని స్వామి కార్యదర్శి పోనమోని శ్రీకాంత్ నల్ల లింగస్వామి లంగారి బాబు కుక్క శ్రీను జోగు శ్రీను ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో చేరల లింగయ్య హరికిషన్ రామనుంజనేయులు యాదగిరి రవి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చింతా చంద్రారెడ్డి రెండవ తనయుడు చింతా శ్రీనివాస్ రెడ్డి మరణించినారు



కోదాడ రూరల్ ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి) వారి భౌతిక కాయానికి కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి అదేవిధంగా కోదాడ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి రామారావు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించినారు వారు లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాం అన్నారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిబండ మాజీ సర్పంచ్ కురుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ అలివేలు మంగమ్మ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎరగాని లక్ష్మయ్య నరసింహారెడ్డి ఓరుగంటి రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మహమ్మద్ రఫీ పులి రాజారావు మహమ్మద్ బహుద్దిన్ పులి గామయ్య సోమప్పంగు శ్రీను సోమప్పంగు ప్రసాద్ సోమప్పంగు అశోక్ సోమప్పంగు ఏడుకొండలు సోమప్పంగు జీవన్ తదితర నాయకులు పాల్గొని చింతా శ్రీనివాస్ రెడ్డి కి నివాళులు అర్పించినారు

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి:

## నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి

నిడమనూరు,ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి): మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చినకోటిరెడ్డి అన్నారు.మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపిపి బొల్లం జయమ్మ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చినకోటిరెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చినకోటిరెడ్డి మాట్లాడుతూ స్థానిక పలువురు మండల అధికారులకు ప్రతి పనిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రానున్న వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా తెలంగాణ



రాష్ట్రంలో రెండో పెద్దగట్టు జాతర ఎర్రబెల్లిలోని లింగమంతుల జాతర కు వచ్చే భక్తులకు త్రాగు నీటికోసం ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి బోల్లం జయమ్మ,జడ్పీటిసి



నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి,వైస్ఎం పిపి వెంకట్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య,వెనిగండ్ల పిఏసిఎస్ చైర్మన్ కెవి రామారావు,ఎంపిడిఓ వెంకటేశం,మండలంలోని ఎంపిటిసిలు,పలు శాఖల ప్రత్యేక అధికారులు , తదితరులు పాల్గొన్నారు.



## పిన్నాయిపాలెం పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

సూర్యాపేట రూరల్ ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి) సూర్యాపేట మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పిన్నాయిపాలెం నందు స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల సిబ్బంది కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల పాత్రలలో విద్యార్థులు ఎంతో చాక చక్యాన్ని,చురుకుదనాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సన్నిల అంజయ్య మాట్లాడుతూవిద్యార్థినీ విద్యార్థులు నిర్వర్తించిన బాధ్యతల ప్రకారంగానే భవిష్యత్తులో మీ కలల్ని సాకారం చేసుకోవాలనిఅన్నారు .విద్యార్థులు చిన్ననాటి నుండే ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని ఆ లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు. బాల్యం నుండి విద్యార్థులు కష్టపడి ఒక ప్రణాళికను ఏర్పరచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వాంకుడోత్ వెంకన్న ఉపాధ్యాయులు కస్తూరి కిషన్ ప్రసాద్,బాలె ఆనంద్,బామ్ల భార్గవి బాయి,రెబ్బ మాధురీ,భవాని,చింత మధు తదితరులు పాల్గొన్నారు



## విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారులు

కోదాడ టౌన్ ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి) కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో ఓ రైతు ఇచ్చిన ఫిర్యాదు పై రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్లబండగూడెం గ్రామానికి చెందిన గుంజా చిన్న గురవయ్య తనకు చిమిరియాల గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 485/అ1/1/2/1 లో ఒక ఎకరం భూమి ఉన్నది. ఆ భూమి వారసత్వంగా వచ్చింది. గురవయ్య మృతి చెందినట్లు కొంతమంది తప్పుడు పత్రాలను సృష్టించి అన్యాయంగా భూమిని రెవెన్యూ రికార్డుల నుండి తొలగించినారు అట్టి భూమి నా పేరు తిరిగి నమోదు చేసి తొలగించిన అధికారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి అని గత కొన్ని సంవత్సరాలుగా అధికారులు ప్రజా ప్రతినిధుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగి మంగళవారం నాడు అధికారులు నల్లగొండ గ్రామంలో విచారణ చేపట్టారు చుట్టుపక్కల ఉన్న గ్రామ రైతులను విచారించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుదీత్, సర్వేయర్ కనకారావు, ముండ్రా రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు సూర్యాపేట జిల్లానూతన కమిటీ ఎన్నిక

కోదాడ రూరల్ ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుల్లూరి సింహాద్రి, ఎం చంద్రరావు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యు) జిల్లా నూతన కమిటీని మంగళవారం కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో జరిగిన జిల్లా జనరల్ బాడీ లో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా %ాణూఖ% మాజీ కార్యదర్శి దరవత్ రవి ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ జార్జిరెడ్డి, జంపాల స్ఫూర్తితో శాస్త్రీయ విద్యా విధానంకై, సమ సమాజ స్థాపన కోసం, అమరుల అందించిన స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ




సందర్భంగా నూతన కమిటీ ప్రకటించారు. ప్రతినిధులు ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులుగా పుల్లూరు సింహాద్రి, ప్రధాన కార్యదర్శిగా



మలోతు చందర్ రావు, ఉపాధ్యక్షులుగా భరత్, సహాయ కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా కామల్ల ఉదయ్, సభ్యులుగా రహీం, కిరణ్, గోపి, వేణు, కరణ్, సుమంత్ లను ఎన్నుకోవడం జరిగింది.



## కోదాడ సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఓరిగంటి శ్రీనివాస్ రెడ్డి

కోదాడ టౌన్ ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) శుభాకాంక్షలు తెలియజేస్తున్న కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ కోదాడ టౌన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ నజీర్ శుభాకాంక్షలు తెలియజేశారు

## ఉచిత బస్సు సౌకర్యాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలి

కోదాడ టౌన్ ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) కోదాడ డిపో పరిధిలో ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన రవాణా సదుపాయం ఏర్పాటు చేసినట్లు కోదాడ డిపో మేనేజర్ డి. శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలు ఆధార్ కార్డు చూపించి పరీక్ష కేంద్రం వరకుఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. సబ్సిడీ పాస్ కలిగిన బాలురు పరీక్ష కేంద్రం వరకు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు.ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు సురక్షితంగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. వివరాలకు కోదాడ హెల్ప్ డెస్క్ 9959226302, స్టేషన్ మేనేజర్:7382833558 కు సంప్రదించగలరు.

## షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల ఉప-వర్గీకరణ సాధనే లక్ష్యం: ఒగ్గు వినోద్

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య అధ్యక్షతన నియోజకవర్గ ఇన్చార్జ్ పల్లేటి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ తెలంగాణ



జిల్లా సదస్సు కు పెన్ పహాడ్ మండలం నుండి తరలి వెళ్లిన నాయకులు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఒగ్గు వినోద్ మాట్లాడుతూ తెలంగాణలో మాదిగలు సంఖ్యాపరంగా 60 శాతం మంది ఉన్నందున,ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉన్న ఎస్సీ రిజర్వేషన్ల ఉప-వర్గీకరణను పరిశీలించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంతవరకు వేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇక్కడ మాదిగలు ఎస్సీ రిజర్వేషన్ నుండి అసమానంగా లబ్ధి పొందారని మాదిగలు ఆరోపిస్తున్నారు. అందుకే ఉప-వర్గీకరణ కోసం డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపేందర్, గోపి, రాములు,కత్తి రవీందర్,జానీ, జానయ్య, దుర్గాప్రసాద్, మచ్చ గురువయ్య, పండు, సుమంతు తదితరులు పాల్గొన్నారు

## భార్య,వదినల గొంతు కోసిన మరిది





గరిడేపల్లి ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి): భార్య, వదిన ల గొంతు మరిది కోసిన సంఘటన సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కాల్వపల్లి గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కాల్వపల్లి గ్రామానికి చెందిన గుండెబోయిన నాగయ్య రెండవ కుమార్తె నాగలక్ష్మి ని మేళ్లచెరువు మండలం రేవూరు గ్రామానికి చెందిన యరకలపూడి నాగార్జున కి ఇచ్చి వివాహం జరిపించారు. భార్య, భర్త ల మధ్య గత కొన్ని సంవత్సరాలు గా తగాదాలు జరుగుతుండడంతో నాగలక్ష్మి 7సంవత్సరాల నుంచి తన తల్లితండ్రుల గ్రామమైన కాల్వపల్లి గ్రామంలో నివసిస్తుంది. కాగా భర్త తన భార్య ను చూసి వెళ్ళడానికి అప్పుడప్పుడు వచ్చి వెళ్తుంటాడు. ఈరోజు మధ్యాహ్నం సమయంలో భార్య ను చూసి వెళ్ళడానికి వచ్చిన క్రమంలో భార్య, భర్త ల మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో సహనాన్ని కోల్పోయిన నాగార్జున తన భార్య నాగలక్ష్మి,వదిన స్వరూప ల గొంతు కోశాడు. ఇది గమనించిన స్థానికులు వారిరువురిని హుజుర్నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించగా, నిందితుడు నాగార్జునను పోలీసులకి అప్పగించినట్లు సమాచారం.